





# "తన-పర... గోత్రం

వేదుల లక్ష్మణమూర్తి

“‘జీతాలు పెంచాలి బోనసు ఇవ్వాలి” అనే నినాదాలేగాని నడుం వంచి పనిచెయ్యాలి. మన కంపెనీ అభివృద్ధిలోకి రావాలి’ అనేమాటలు ఎక్కడా వినబడవు ఇదిగో, మిస్టర్ గోపాలం ప్రస్తుతం నీవటువంటి ఆశ ఏమీ పెట్టుకోవద్దు మన కంపెనీ లక్షల లక్షలు లాభాలు గడిస్తోందనుకుంటున్నావేమో! ఎకౌంట్స్‌లో తేలే అంకెలన్నీ లాభాలనుకుంటున్నావు కాబోలు ఆ అంకెలకి మించిన లోపాయికారీ ఖర్చులు మా కంపెనీ ఖర్చు పెడుతూంటె నేటిదాకా ఇలా నడిచిపోతోంది. ఆ ప్రైవేటు ఖర్చులు తగ్గించి మనకి ఉపకారం చేద్దామని కంపెనీ తలపెట్టిందనుకో ఆ నాడేమౌతుందో తెలుసా! మన కంపెనీ దివాలా తియ్యడం మన ఉద్యోగాలు ఊడిపోవడం ఒక్కసారిగా జరుగుతాయి. గత సంవత్సరాంతానికి లాభనష్టాలు చూపే ఈ ప్రింటెడ్ చార్ట్ చూడు నూటపదిహేను రూపాయల ఎభ్భైనాలుగు పైసలు నష్టం తేలింది! ప్రయివేటు కంపెనీ అనేది పేకమేడలాంటిదయ్యా ఎక్కువ జీతాలకి సంతకాలు పెట్టించుకొని తక్కువ జీతాలు యిచ్చే కంపెనీలు ఎన్ని ఉన్నాయో తెలుసా? మన కంపెనీ డైరెక్టర్లు ధర్మప్రభువులు కాబట్టి అలాంటి మాయలు చెయ్యడంలేదు. కంపెనీ శ్రేయస్సును కోరుతూ మనం విశ్వాసంతో నడుం వంచి పనిచేస్తూ ఉంటే మనకీ జీతాలతో, ఈ ఉద్యోగాలు నడచిపోతాయి. తెలిసిందికదూ? ఆఁ, ఇంక నీవు వెళ్ళవచ్చు.’

‘మిస్టర్ వెంకటప్ప మిస్టర్ గోపాలానికి చెప్పిన మాటలన్నీ విన్నారు కదూ? ప్రయివేటు కంపెనీ పేకమేడలాంటిది ఇక మీ కార్పొరేషన్‌కి విశేషమైన విలువ ఉంటుందా? కష్టించి పనిచేస్తున్నంత కాలం మీ ఉద్యోగం స్థిరమే. కంపెనీ పరిశీలించిందంటే మీనలి ఖస్సరమ్ చేసినా ఊస్ట్ చెయ్యడానికి అవకాశం ఉంది! అర్థమైందికదూ? సరే మీరు వెళ్ళవచ్చు”

(టెలిఫోన్ గంట మ్రోగుతుంది)

“హలో! ఎవరూ? అప్పాయి సుందరమా? ఏమిరా, ఏమిటి విశేషం? . ఆఁ. నిన్ను డిస్మిస్ చేశారా? నాన్సెన్స్ ఎందుకు చేశారు? పీరియడ్ అయిపోయిందా! టెంపొరరీ అని తీసేశారా?... ఎంతపని చేశారు? నేను ముందుగా చెప్పానా డిస్మిస్ చేశారన్నమాట ఇడియట్. దీని ఫలితమేమౌతుందో ఊహించుకోలేదు సరే, వాళ్ళెక్కడికి పోతారు? నేను కనుక్కుంటాలే

ఏయ్ వెంకయ్యా! యు ఆర్ ఎ పెట్టీ ప్యూన్ జ్ఞాపకముంచుకో? ఇరవై యేళ్లు సర్వీసుచేసినా నువ్వీ ఆఫీసులో బంట్రోతువేకాని మానేజరు కావు. నన్ను అడక్కుండా, నా అనుమతి లేకుండా ఆ ఫైలు తీసుకెళ్ళి ఆ క్లర్కుకు యివ్వడంలో అర్థమేమిటి ఆ క్లర్కు చెయ్యవలసిన పనిని పురమాయించే వాడిని నేను నువ్వెవడవ్? నాన్సెన్స్ ఏమైనా అంటే నేరమై పోయిందిసార్ అంటావు తెలిసిచేసే పొరపాటు కాదు. పొగరుబోతుదనం. ఇంకా యిలాంటిది సహించేదిలేదు. జాగ్రత్త నువ్వు వెళ్ళొచ్చు”

(టెలిఫోన్ గంట మ్రోగుతుంది)

హలో ఎవరు? డైరెక్టర్ సుందరరామయ్య గారా? నమస్తే సార్ ...

ఆఁ తప్పు ఇంటిమేషన్ వచ్చిందంటారా? చిత్తం, ఎక్స్క్యూజ్ మీ అదేదో పనుల తొందరలో తప్పుగా యిచ్చివుంటాను. చిత్తం నిజమే, చాలా ఇంపార్టెంట్ మేటర్ యస్ సార్! వెంటనే సవరణచేసి దాఖలుచేసుకుంటాను, రిటర్న్ చేయిం

తుంది ”

“ఏమిటయ్యా ఇబ్రహీం నీగోల? పొరబాటుగా దిమ్మనుట్టుకుంటే కొలదం మానుతుందటయ్యా? తప్పుచేశావ్ జుల్మానా పడింది. చెల్లించవలసిందే అనుభవించవలసిందే శిక్ష. మువ్వు చేసి. తప్పుకి మేము రిమ్మర్లో పడవలసిన అవసరం గానుతేవు నీకోసం నేము జ్ఞానుపాయ్యు తెప్పుకోవలసిన పనిలేదు. అదిగో ఎక్కడ మాట? ఏదోపని తొందరగా ఉండి నీను అలాగే రావే అయుకో. నీకు బుద్ధి లేదటయ్యా, యింకా చేయవచ్చునా. కూడదా అని యోచించుకోవద్దూ? నవ్ మీరూ చేశాను తప్పు అంటావా? పొరపాటైపోతే మాపిమేము సవరించుకుంటాం మస్టర్ రవ్ మా తప్పు నెంచడానికి? అసలు యీ అర్జీ పెట్టిమేస్త్రీ నీ తాహతు తెలుసుకొని మాట్లాడు జుల్మానా చెల్లించవలసిన నువ్వు తప్పుడి జీతగాడు, ఎక్కువ జీతగాడూ అందరూ సమానులే? తక్షణం ఆ డబ్బు తెచ్చి చెల్లించి వెయ్యాలి ”

‘ఉస్? రెస్ట్‌లెస్ లైఫ్ .. యిన్వరీగా ఫీసుకి వంకబెట్టుకొని పెత్తనాలు చేస్తే ఎలాగయ్యా? ఈ సాయంకాలానికి ఆ లీడర్ లెక్కలు తేల్చి చూపాలి ... చినయ్యా, ఉదయం నుంచీ పనిచేస్తున్నావయ్యా చెయ్యకేంజేస్తావ్? ఎవరికోసం చేస్తావ్? నీ డ్యూటీ నువ్వు చెయ్యడం. నీ భార్యాపిల్లల్ని పోషించుకోడం ఊరికే ఉపకారమున్నట్టుగా మాట్లాడతావేమిటి? మువ్వు ఎన్ని గంటలు పనిచేశావో, ఎంత శ్రమపడ్డావో అవన్నీ నాకవసరంలేదు. శ్రమపడక కాలుమీద కాలువేసుకొని కూర్చుంటే జీతమెవరిస్తారయ్యా? ఆ లెక్కలు సాయంకాలానికి పూర్తిచేసి తీరాలి. అఁ అంతే తెలిసిందా?”

“ఉస్? అబ్బ మండుటెండ శరీరాన్ని ఉడుకెత్తించేస్తోంది అఁ (అవులింత) ఏయ్, వెంకయ్యా? ఆ పడకకుర్చీ వాల్చు? టేబిల్ ఫేన్ అమర్చు? అఁ (అవులింత)

(టెలిఫోన్ గంట మ్రోగుతుంది)

‘అబ్బబ్బ? క్షణం విశ్రాంతి తీసుకోనివ్వరు. హలో? ఎవరూ? డైరెక్టరుగారా? నమస్తే నమస్తే? అఁ? పిల్లమీదికి విజిట్‌కి వెళ్ళాలంటారా? చిత్తం ఐదుగంటలకి వెళ్ళాలని ప్రోగ్రాం వేసుకునే ఉన్నాసార్? అఁ? ఇప్పుడే వెళ్ళాలంటారా? (నీరసంగా) చిత్తం ఇప్పుడే వెళుతున్నానండి? ”

‘ఏయ్ వెంకయ్యా రావోయ్ బాబూ పిల్లమీదికి వెళ్ళాలి ఏదీ హేట్ తీసుకొనిరా ఆ డ్రయరులో కూలింగ్ గ్లాసెస్ ఉంటాయి మాదు ఎందుకైనా మంచిది గొడుగు కూడా తీసుకొనిరా ”

(కారు వెళ్ళేదన్ని వినిపిస్తుంది. పేట్టిమీద ఎనిమిది మంది కూలీల కలకలం వినిపిస్తాయి)

ఉస్ అబ్బ? ఎండకాల్చేస్తోంది ఇదిగో వెంకయ్యా, ఎవరికైనా సైకిలుమీద పంపి రెండు కూల్ డ్రింక్స్ తెప్పించు ఈ రేకుల షెడ్డులో కంటే ఎండలో నిలబడమే మేలనిపిస్తోంది ఏయ్ ఎవరూ వాళ్ళు పని విడిచిపెట్టి అలా పోతున్నారు నాయుడుగారూ కూలిల మందిని పంపి తిట్టు విడిపోయి అక్కడ కాళ్ళు చాపుకొని కూర్చుంటారు. లేచి మంచ దగ్గర మీ మాయ వేషాలు? చేస్తే ఎండలో రెండు గంటలసేపు ఉన్నామంటే మేము మీకు యిచ్చే గొప్పుతనం చూపిస్తున్నామురా ఏదో వంకబెట్టి పని దగ్గర కూర్చుంటే ఎవడు జీతమిస్తాడురా మీ అంతు చూస్తాను జాగ్రత్తగా పనిచేయండి సరి

(కారు వెళ్ళేదన్ని అదే వాళ్ళ ఎండలోని కూనిస్తూ తిట్టు మిగిలినవాళ్ళు చూస్తుండగా టెలిఫోన్ గంట వినిపిస్తాయి)

‘ఉస్. అబ్బ ఏయ్ వెంకయ్యా ఫేన్ స్విచ్ వెయ్యమనికూడా చెప్పాలా?

అఁ ఏమిటయ్యా మోహన్? ఇప్పుడు చెప్పు నిజమేనయ్యా నీ భార్యకి ఇబ్బందిగా ఉన్న సంగతి తెలుసు నీ యింట్లో ఇబ్బందిగా ఉన్న సంగతి తెలుసు. కాని ఇది డ్యూటీ అయ్యా డ్యూటీ సంసారమున్న ప్రతివాడికీ ఏదోరకమైన గృహ చ్ఛిద్రం ఉంటానే ఉంటుంది. నిన్నుమాదు ఇలా ఇంటిగుమ్మం దిగావంటే ఇంటివిషయాలన్నీ మరచిపోవాలి లేకపోతే ఒక్కరోజుకూడా ఈ ఆఫీసు మానేశా చెయ్యలేవు. మీరు ఆ సమానూ సెలవో సెలవో అని గోలపెడతారేమిటయ్యా? సెలవు పెడితే పని పెరగదమేగాని తగ్గదే మొందయ్యా. ప్రతి సంవత్సరానికి నాకు నాదు గైడు కేజువల్ లీవ్సు మిగిలిపోతూనే ఉంటాయి నా ఉద్యోగ సంవత్సరాల సర్వీసులో అదర్ లీవ్ కేజువల్ లీవ్ ఎలా ఉంటుందోకూడా యెరగను మీ మ్యాకి ఒక్కసారైనా లేటు మార్కు వెయ్యలేదు తెలుసా? .. అఁ ఏమన్నావ్? ప్రెంచిలీవులా?

డిపార్టుమెంటు అవ్ గ్రేట్‌ఫుల్ షెల్ డ్రిల్ర్? ఎవరితో మాట్లాడుతున్నావో గుర్తుంచుకో? నీలవాడవని దయుంచి ఉద్యోగమిచ్చాను. నీకంటె బెటర్ క్వాలిఫైడ్ వచ్చినా రానివ్వని. నిన్నే కంటిన్యూ చేస్తూ వచ్చా ఈ రోజు? నేను ఎప్పుడూ అయుకంటే అప్పుడు నువ్వు తీసి వెయ్యగలిగి ఉండేవాణ్ణి ఎవరిచేశాక్కై ఎవరి ఎవరిచేశాక్కై నమ్మకంతో పనిచేశాక్కై ఓహో నీ యింటి పనివాడు లోకంలో యింక లేనేలేరు కాబోలు యూ ఆర్ ఎ పెట్టి క్లర్క్? గుర్తుంచుకో. రేపు సమయానికి నువ్వా నీ కొలకి ఎక్కడ ఉంటారో చూసుకోండి ఈ మానేజరు అనారోగ్య రావు తద్ భ్రమాదన్నుగాని డోంట్ నాన్సెన్స్ గెటౌట్ ఒక్కరోజా తెలవేమిటోయ్. పూర్తిగా ఉద్యోగానికే సెలవిస్తా? నావకాశంగా ఇంటి దగ్గర కూర్చొని పెళ్ళానికి సేవచేసుకుందువుగాని వెళ్ళు, వెళ్ళు

(టెలిఫోన్ గంట మ్రోగుతుంది)

హలో? సుశీలా? అఁ ఏమిటి? అం నొప్పా? నీకే? తెంపరేచరా? ఎంత? హైఫీవర్? అబ్బ నీది సుకుమారమైన శరీరం కూడాను. ఏదైనా వస్తే భరించలేవు. వెంటనే డాక్టర్‌కు ఫోన్‌చేసి పంపిస్తా .. అఁ అఁ, నేనూ వచ్చేస్తా నీకు వంట్లో బాగులేకపోతే ఇక్కడ నాకు పనేమి తోస్తుంది వాడు ఉండగానే వచ్చేస్తా ”

“ఏయ్, వెంకయ్యా డ్రైవరున్నాడా? అక్కడ లేడూ? ఎక్కడికి చచ్చాడు? వీడికి అసమానం పెరలాలే త్వరగా తీసుకొని రా ఇంటికివెళ్ళాలి, మీ అమ్మగారి హెల్తు బాగులేదుట ”

“ఏమోయ్ గోవిందూ? పని విడిచిపెట్టి ఇట్టు దిలా వచ్చావేమిటి? డబ్బు, డబ్బు, డబ్బు? ఎక్కడ్నుంచి దోచితెచ్చి ఇవ్వమయ్యా ఈ ఎడ్వాన్సులు? రాబడివిజిట్టి ఖర్చు చేసుకోడం నేర్చుకోవాలయ్యా ‘చస్తున్నాం, చస్తున్నాము కష్టాలలో ఉన్నాము’ అని వదే వదే చెప్పుకోడానికి సిగ్గు యడం లేదటయ్యా? తిండి తినలేదని ఆఫీసులో కాళ్ళు సాచుకొని కూర్చుంటే సాగదయ్యా? జీతం ఇవ్వడం వరకే మావనిగాని, నిన్నూ నీ భార్యా పిల్లల్నీ తినిపించడం మావల్లకాదు చెప్పు తిన్నావా మానావా అనేది మాకనవసరం మాకు కావలసింది పని. ఆఫీసుకి వచ్చావంటే నీ డ్యూటీ నువ్వు ఏమరక చేయకోవలసిందే? అడ్వాన్సు లివ్వడానికి ప్రమ్మిషనికి అవకాశంలేదు అంతే నువ్వు వెళ్ళవచ్చు

(టెలిఫోన్ గంట మ్రోగుతుంది)

“హలో? డైరెక్టరు రఘునాథ్‌గారా? నమస్కారమండి ఏమిటిసార్? నా లోన్ శాంక్షనైందా? నేను కోరిన పదివేలూ శాంక్షను చేశారా? థేంక్సు? మెనీ థేంక్సు? మీ మేలు మరువలేను. ఏదో తమ దయవల్ల గృహనిర్మాణం చేయించుకుంటాను తంపెనీవారు నామీద ఎప్పుడూ పరిపూర్ణ కటాక్షం చూపుతూనే ఉన్నారు. చిత్తం చిత్తం, సెలవ్.”

★

మన ఆనందమునకు పరమావధి పూర్ణారోగ్యము నిరోగమయిన శరీరము ఆనంద నిలయము. వ్యాధిని ప్రేరేపించు శక్తులు అనంతము-వాటితో పోరాడి గెల్చుటకు

అంబేశ్వర ఆయుర్వేద ఫార్మశీ (రిజిష్టర్డు)

హెడ్డాఫీసు : మా రు టే రు, ప.గో. జిల్లా, (ఆం.ప్ర)

వారి మందులు పూర్తిగా ఆధారపడదగినవి. వెంటనే వ్రాసి సుఖింపుడు.